
నవ యువక్ అసోసియేషన్ పూజల్లో శశికళ, అభిషేక్ గౌడ్, రాజు, మహేందర్ గౌడ్


ఇమాంపురాలో.. కార్పొరేటర్ బోయిని దర్శన్, ఎన్‌బీఎస్ ప్రెసిడెంట్ మధిర సత్యనారాయణ


జంగమ్మెట్‌లో ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, బీజేపీ నాయకుడు విజయకుమార్


శ్రీరాం కాలనీలో రాజు, లక్ష్మీనారాయణ


ఖబూతర్‌ఖానాలో.. పెండ్యాల లక్ష్మణ్‌రావు తదితరులు


గోషామహల్‌లో.. కాంగ్రెస్ నాయకులు నందకిశోర్‌వ్యాస్, పప్పు మాత్రే, అనిత, పుష్ప

గౌలిగూడ మహా హారతిలో పాల్గొన్న బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఆర్.లక్ష్మణ్‌రావు, రజని, అరుణ్ బాటియా



జైజై గణేశా..

వినాయక చవితి ఉత్సవాలను అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం వైభవంగా నిర్వహించారు. గణనాథుడి మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక అన్నదానాలు, లడ్డూల వేలం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విశేష పూజలు నిర్వహించి విగ్రహాలను నిమజ్జనాలకు తరలించారు. - అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఫీల్‌ఖానా ఆర్యన్ క్లబ్ నిర్వాహకులు దుర్గాయాదవ్, పవన్ యాదవ్, అరవింద్ యాదవ్, వేణుగోపాల్ ఆధ్వర్యంలో..


దామోదర్‌గుప్తాను సత్కరిస్తున్న సుమిత్ రాఠి తదితరులు


ఇమాంపురాలో.. లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న నిర్వాహకులు


లక్ష్మీదాస్‌బాడాలో..


గాంధీభవన్ వినాయక యూత్ గణేష్ మండపం వద్ద..


ఆసిఫ్‌నగర్‌లో..


గుడిమల్కాపూర్‌లో..బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్


నిమజ్జనానికి తరలిన మహేష్‌నగర్ అసోసియేషన్ ప్రతినిధులు


పూజల్లో బీజేపీ నాయకుడు శ్రీకాంత్‌చారి తదితరులు


లంగర్‌హౌస్‌లో..


గుడిమల్కాపూర్‌లో కరాటే విజేతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేందర్ తదితరులు


బేగంబజార్‌లో.. ఎమ్మెల్యే రాజాసింగ్, కాంగ్రెస్ నాయకులు బజరంగ్‌గోప్, విజయ్ చౌదరీ


అన్నదానంలో.. తిరుపతి నర్సింగ్‌రావు, తిరుపతి శివకుమార్


గుడిమల్కాపూర్‌లో..


జై బజరంగ్ గణపతికి పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సతీష్‌కుమార్, పరమేష్


దాస్ స్కూల్ గణనాథుడి లడ్డూను రూ.45 వేలకు దక్కించుకున్న జుర్కీ శివతేజ


పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌ను సన్మానిస్తున్న తాడెం శ్రీనివాసారావు


సంజయనగర్‌లో నరహరి చారి, శ్రీనివాస్ గుప్తాను సన్మానిస్తున్న విజయానంద్


బేగంబజార్‌లో.. ధినేష్ యాదవ్, జయరాజ్ చౌదరి, సంతోష్ పహిల్వాన్, ముకుంద యాదవ్


ఉప్పుగూడలో..లడ్డూ సొంతం చేసుకున్న కొత్తపల్లి సుజాత, అపర్ణ


పూజల్లో సాయిబాబాచారి తదితరులు


ఉప్పుగూడ సాయి గ్రూప్ స్కూల్‌లో..


కోమట్‌వాడిలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

లంగర్‌హౌస్‌లో ఫ్లాగ్ మార్చ్

లంగర్‌హౌస్: ప్రజల్లో భయాలు తొలగించడానికే ఫ్లాగ్‌మార్చ్‌లు నిర్వహిస్తున్నామని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పండుగ సందర్భాలలో ఎన్నో అపోహలు, పుకార్లు షికార్లు చేస్తుంటాయని ఆయన అన్నారు. వీటన్నిటి తొలగించడానికే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తామని ఆయన అన్నారు. అల్లర్లు సృష్టించే వారికి అవకాశం ఇవ్వకుండా వారిపై ఉక్కుపాదం మోపడమే తమ ప్రధాన ఆశయమని ఆయన అన్నారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి తాము ఎప్పుడు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట లంగర్ హౌస్ ఇన్‌స్పెక్టర్ రఘు తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యం


షావల్కర్ కృష్ణ

జియాగూడ: వ్యక్తి అదృశ్యమైన ఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. జియాగూడలోని కేశవస్వామినగర్‌కు చెందిన షావల్కర్ కృష్ణ (40) వృత్తిరీత్యా జియాగూడ మేకల మండిలో కార్మికుడు. ఈనెల 14న సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లిన కృష్ణ ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లల్లో వాకాబు చేసినప్పటికి ప్రయోజనం లేకపోవడంతో ఆదివారం కుల్సుంపురా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పెట్రోల్ బంక్ వద్ద ఉద్రిక్తత

అబిడ్స్: మహిళపై దాడి చేసిన వ్యక్తిని మహిళ కుటుంబసభ్యులు చితకబాదిన ఘటన సోమవారం తెల్లవారుజామున అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగూడకు చెందిన విజయ్‌కుమార్ అతని కుటుంబ సభ్యులు మూడు బైకులపై ఖైరతాబాద్ వినాయకుడిని చూసి ఇంటికి వెళ్లేందుకు నాంపల్లి చౌరస్తా వద్ద ఉన్న పెట్రోల్ పంప్‌లో పెట్రోల్ పోసుకునేందుకు క్యూ లైన్లో నిలబడ్డాడు. విజయ్‌కుమార్ ద్విచక్ర వాహనం హసన్ (35) అనే వ్యక్తి వాహనానికి తాకింది. దీంతో ఇద్దరి మధ్య స్వల్ప వివాదం తలెత్తింది. అక్కడే నిల్చున్న విజయ్‌కుమార్ భార్యపై హసన్ దాడి చేశాడు. దీంతో మహిళ కుటుంబ సభ్యులు హసన్‌ను చితకబాదారు. వెంటనే హసన్ నాంపల్లి రైల్వేస్టేషన్‌కు పారిపోయాడు. రైల్వే పోలీసులు స్పందించి హసన్‌ను అబిడ్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు హసన్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శోభాయాత్రకు సర్వం సిద్ధం

చార్మినార్: సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నగరంలో జరిగే ప్రధాన ఊరేగింపు పాతబస్తీ ద్వారా ట్యాంక్‌బండ్‌కు వెళ్తుంది. ఇందులో భాగంగా బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు కోసం ఇప్పటికే డీజీపీ డాక్టర్ జితేందర్‌తో పాటు నగర పోలీసు కమిషనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్‌లతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు రూట్‌ను స్వయంగా పరిశీలించారు. నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శనివారం రాత్రి సైతం పాతబస్తీ చార్మినార్‌లో పర్యటించి శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఇక దక్షిణ మండలం డీసీపీ స్నేహా మెహ్రా సనా గార్డెన్‌లో సంబంధిత పోలీసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మండలం అదనపు డీసీపీ షేక్ జహంగిర్‌తో పాటు ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. బాలాపూర్ నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఊరేగింపు బార్కాస్, చాంద్రాయణగుట్ట చౌరస్తా, ఫలక్‌నుమా, షంషీర్‌గంజ్, అలియాబాద్, శాలిబండ, లాల్ దర్వాజ మోడ్, చార్మినార్, మదీనా, నయాపూల్ ద్వారా అఫ్జల్‌గంజ్‌ల మీదుగా కొనసాగుతుంది.

ప్రతి 500 మీటర్లకు ఒక టీం..

పాతబస్తీ నుంచి కొనసాగే గణేష్ నిమజ్జనోత్సవ ప్రధాన ఊరేగింపు రూట్‌ను జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న ఆదివారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఐయిదుగు పారిశుధ్య సిబ్బందితో ఒక టీంగా ఏర్పాటు చేసి ప్రతి 500 మీటర్లకు ఒక టీంను నియమించామన్నారు. పాతబస్తీలో 20 టీంలు పని చేస్తాయన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా..

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ చార్మినార్ డీఈ లింగయ్య తెలిపారు. మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచామన్నారు. 5 కి.మీ. పొడవున ఎల్‌టీ, ఏబీ కేబుల్‌ను ఏర్పాటు చేశామన్నారు.


మాట్లాడుతున్న డీసీపీ స్నేహా మెహ్రా

ఆపరేషన్ ఛత్రినాక..


ఉప్పుగూడలో పరిస్థితిని సమీక్షిస్తున్న సీపీ సీవీ ఆనంద్

చాంద్రాయణగుట్ట: నగరంలోనే అత్యధిక వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసిన ఛత్రినాక పోలీస్‌స్టేషన్‌పై పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో 718 వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సగం మేర గణనాథుల నిమజ్జనం పూర్తవగా, సంతోష్‌నగర్ వైపు నుంచే గణనాథులతో కలుపుకొని మంగళవారం 350 విగ్రహాలు నిమజ్జనానికి తరలనున్నాయి. ఈ క్రమంలోనే నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ స్వయంగా స్టేషన్ పరిధిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఉప్పుగూడ రైల్వే స్టేషన్‌కు దిగువన ఉప్పుగూడలో ఉన్న ప్రతిమలను ఉప్పుగూడ అండర్ బ్రిడ్జి, లలితాబాగ్ రైల్వే బ్రిడ్జి కింద నుంచి జాగ్రత్తగా దాటించేలా ప్రణాళికలు రూపొందించారు. చిన్నచిన్న గణపయ్యలను లలితాబాగ్ నుంచి..పెద్ద గణనాథులను ఉప్పుగూడ ఆర్‌యూబీ నుంచి తరలించనున్నారు.

'పాడి కౌశిక్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు'


గౌరీ సతీష్

గన్‌ఫౌండ్రీ: పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు తన స్థాయి ఏమిటో ఒక్కసారి గుర్తుచేసుకొని మాట్లాడాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. కొన్ని రోజులుగా మతిభ్రమించి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. సోమవారం తన కార్యాలయంలో గౌరీ సతీష్ విలేకర్లతో మాట్లాడుతూ..పాడి కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మరిచి టీపీసీసీ అధ్యక్షుడిపై, ముఖ్యమంత్రిపై దిగజారుడు ప్రకటనలు చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఎలా ఉన్నాడో ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆయన సూచించారు.

కేటీఆర్‌కు ఆహ్వానం



చార్మినార్: తమ కుమారుడి వివాహానికి హాజరుకావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఆహ్వానించినట్లు బీఆర్‌ఎస్ చార్మినార్ శాసన సభ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ తెలిపారు. ఈ మేరకు ఆయనను కలిసి ఆహ్వాన పత్రం అందజేసినట్లు తెలిపారు. 22న పంజేషాలోని గుల్జార్ ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహ వేడుకలకు హాజరుకావాలని కోరగా..సానుకూలంగా స్పందించారన్నారు.

'మండపాల నిర్వాహకులకు పూర్తి సహకారం అందిస్తాం'



గోల్కొండ: వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే మండపాల వారికి పూర్తి సహకారాలు అందిస్తామని పశ్చిమ మండలం ఆర్‌టీఓ రవికుమార్ అన్నారు. సోమవారం టోలిచౌకీ సాలర్‌జంగ్ కాలనీలోని కార్యాలయంలో వినాయక విగ్రహాలు తరలించే మండపాల విగ్రహాలకు భారీ క్రేన్‌లు కేటాయించారు. ఆయన మాట్లాడుతూ.. వినాయక విగ్రహాల తరలింపునకు ప్రతి యేటా తాము భారీ టస్కర్ల యజమానులతో మాట్లాడి నిర్వాహకులకు అవసరమైన వాహనాలు కేటాయిస్తున్నామన్నారు. ఎంవీఐలు శ్రీనివాస్, సురేష్, శ్రీనివాస్, మహేష్, ఆనంద్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వెస్ట్ జోన్ ట్రాన్స్‌ఫోర్ట్ ఇన్‌చార్జీ తూమ్‌కుంట అరుణ్‌కుమార్, సంజయ్, జి.సతీష్, మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

సన్మానం



అబిడ్స్: టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్‌ను ఏఐసీసీ ఓబీసీ సెల్ కో ఆర్డినేటర్ నిర్మల్‌కుమార్ యాదవ్, గ్రేటర్ కాంగ్రెస్ నాయకుడు అర్జున్‌లాల్ యాదవ్ సోమవారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కలయిక ఒక స్వర్ణయుగమన్నారు. వారి కలయికతో బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత రైల్వే ఉద్యోగికి గాయాలు

నాంపల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ విశ్రాంత ఉద్యోగి తీవ్రంగా గాయపడిన ఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం ..దక్షిణ మధ్య రైల్వేలో సీఅండ్‌డబ్ల్యూ విభాగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన కనకయ్య (64) మాసాబ్‌ట్యాంక్‌లోని పొట్టి శ్రీరాములు నగర్ (పీఎస్‌నగర్)లో నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం టీ తాగడానికి విజయనగర్ కాలనీలోని మర్హాన్ హోటల్ దగ్గరకు రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా ఓ ద్విచక్రవాహనం ఢీకొట్టింది. కనకయ్యకు తీవ్ర గాయాలు కావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.